క్లుప్తంగా

మానుకోట మరింత అభివృద్ధి



మహబూబాబాద్: సీఎం కేసీఆర్ విడుదల చేసిన రూ.50కోట్లతో మానుకోట మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు పరిధిలో రూ.5లక్షలతో నిర్మిస్తున్న పైపులైన్ పనులకు, రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కౌన్సిలర్ మార్నెని శ్రీదేవిరఘు, గద్దె రవి, గోగుల రాజు, ఖలీల్, మహేందర్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం టెండర్లను రద్దు చేయాలి

నెహ్రూసెంటర్: మద్యం టెండర్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి లేదని, తక్షణమే మద్యం టెండర్లను రద్దు చేయాలని పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సామ పాపయ్య, సీహెచ్ గణేష్ అన్నారు. జిల్లా కేంద్రంలో పీవైఎల్, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా మారుస్తారా అని ప్రశ్నించారు. గృహలక్ష్మి పథకానికి రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కోశాధికారి సామ రజిత, మునిత, కల్పన, సురేష్, జగన్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

డోర్నకల్: చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని డోర్నకల్ ఎస్సై ఝాన్సీ తెలిపారు. స్థానిక అమ్మపాలెం రోడ్డులో సోమవారం స్థానికులకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సైలు నాగేశ్వర్‌రావు, కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నకిలీ మందులు విక్రయిస్తే చర్యలు

మరిపెడ రూరల్: నకిలీ ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి బోడ వీరసింగ్ అన్నారు. మండలంలోని సీతారామ, ఎల్లంపేట స్టేజీ వద్దగల మోక్ష ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ షాపుల్లో వ్యవసాయ, టాస్క్ ఫోర్స్ అధికారులు సోమవారం సంయుక్తంగా తనిఖీలు చేశారు. తనిఖీల్లో టాస్‌ఫోర్స్ సీఐ శ్రీనివాస్, ఎస్సైలు లావుడ్య నరేష్‌నాయక్, మురళి పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను సోమవారం ఏఓ అల్లె రాకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులో స్టాకు రిజిస్టర్లు, బిల్లుల బుక్‌లను పరిశీలించారు. నాసిరకం మందులు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్, జిల్లా కార్యదర్శి సాయికుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సూర్య ప్రకాష్, సింహాద్రి, మహేశ్వరి, రాజేష్ పాల్గొన్నారు.

ముగ్గురి అరెస్టు

కేసముద్రం: ఓ వ్యక్తిపై కర్రలతో దాడికి పాల్పడిన కేసులో ముగ్గురు వ్యక్తులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామ శివారు బోడతండాకు చెందిన బోడ రమేష్ అనే వ్యక్తి ఈనెల 18న బైక్‌పై కేసముద్రంవైపునకు వెళ్తుండగా, గాంధీపురం జీపీ సమీపంలో ఆటోలో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు, బైక్‌ను అడ్డగించి అతనిపై కర్రలతో దాడికి పాల్పడి పరారైన విషయం తెలిసిందే. బాధితుడి ఫిర్యాదు మేరకు కోరుకొండపల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తుండగా, దాడికి పాల్పడిన మహబూబాబాద్‌కి చెందిన మేకల మహేష్, పిట్టల అశోక్, ఓరుగంటి యశ్వంత్ పట్టుబడ్డారని, వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. కాగా మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

సీపీఐ భూపోరాటం

నెహ్రూసెంటర్: పేదల సొంత ఇంటి కల సహకారం కోసం సీపీఐ భూపోరాటం నిర్వహిస్తుందని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూమిలో సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన భూపోరాటాన్ని సోమవారం సందర్శించారు. పేదలు వేసుకున్న ఇళ్లకు ఇంటి నంబర్లు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకన్న, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ప్రకటనపై సంబురాలు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను సీఎం కేసీఆర్ ప్రకటించడంపై జిల్లా వ్యాప్తంగా సోమవారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి, ర్యాలీ నిర్వహించారు. మానుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బానోత్ శంకర్‌నాయక్, డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థిగా డీఎస్ రెడ్యానాయక్, ఇల్లందు అభ్యర్థిగా బానోత్ హరిప్రియ, ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా బడే నాగజ్యోతికి ఎమ్మెల్యే టికెట్లు సీఎం ఖరారు చేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్



డోర్నకల్: బాణాసంచా కాలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



నెల్లికుదురు: బీఆర్ఎస్ నాయకుల సంబురాలు



గార్లలో..



దంతాలపల్లిలో..



కేసముద్రంలో..



బయ్యారంలో..



చిన్నగూడూరు: మండల కేంద్రంలో..



గూడూరులో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు



నర్సింహులపేటలో..



కురవి గుడిసెంటర్ వద్ద..

రానున్న ఎన్నికల్లో బీజేపీదే అధికారం

గార్ల: రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని మహారాష్ట్ర కంగస్‌ఘాట్ ఎమ్మెల్యే సమీర్ కునావర్ అన్నారు. సోమవారం గార్లలో జరిగిన బీజేపీ ప్రభాస్ యోజన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత, కుటుంబ పాలన సాగిస్తూ దోచుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం మండలంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జక్వంత్ ఠాకూర్, బోడ సురేందర్‌నాయక్, గోపికృష్ణ, రామచంద్రునాయక్, శ్రీను, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.



గార్ల: మాట్లాడుతున్న సమీర్ కునావర్

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

దంతాలపల్లి: ప్రతి కార్యకర్త బూత్ స్థాయినుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఒడిషా రాష్ట్రం మయూరిబంజ్ జిల్లా సరస్కోన ఎమ్మెల్యే భుదన్ ముర్ము అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే ప్రభాస్ యోజనలో భాగంగా నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో అనేక సంస్కరణలు తెచ్చారని గుర్తుచేశారు. అనంతరం మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో అమ్మఒడి అనాథాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, నాయకులు లక్ష్మణ్‌నాయక్, ప్రభాస్‌నాయక్, దేవిక నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బుల్లెట్ కృష్ణ పాల్గొన్నారు.

బీజేపీలోకి వెళ్లేందుకు ముహూర్తం ఖరారు

బీజేపీలోకి వెళ్లేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నట్లు నర్సింహులపేట అధికార పార్టీ జెడ్పీటీసీ సభ్యురాలు భూక్య సంగీత తెలిపారు. ఈనెల 27 న ఖమ్మం పట్టణంలో జరిగే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.

గోవా ఎమ్మెల్యే పర్యటన

నెల్లికుదురు: మండలంలోని నెల్లికుదురు, నైనాల, మేచరాజుపల్లి, మునిగలవీడు గ్రామాలలో బీజేపీ గోవా ఎమ్మెల్యే శ్రీకృష్ణ పాల్కర్ సోమవారం పర్యటించారు. మండలంలోని నైనాల గ్రామంలో స్వయంబూగా వెలసిన గోదాదేవి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

పశు వైద్యశిబిరం

గూడూరు: పాడి పశువులకు కృత్రిమ గర్భోత్పత్తితో మేలు జాతి దూడలు పొందాలని పశువైద్యాధికారి రాము అన్నారు. మండలంలోని కొల్లాపురంలో సోమవారం ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్‌రావు, ఎంపీటీసీ కవిత, సూపర్‌వైజర్ జహంగీర్ పాల్గొన్నారు.

బియ్యం అందజేత

గార్ల: గార్లలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లు కూలిపోయిన అన్నపూర్ణకు గణేష్ యువసేన నిర్వాహకులు తాళ్లూరి రవీందర్, కట్టా రమేష్ రూ.2,500 విలువ గల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు.

పాలకుర్తి అభివృద్ధికి కృషి చేస్తా..




మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

పెద్దవంగర: సంపాదన కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని ప్రజలకు సేవా చేసేందుకే వచ్చానని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం చేపట్టారు. కార్యక్రమంలో ఝాన్సీరెడ్డి పాల్గొని మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డితో కలిసి ప్రసంగించారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే పాలకుర్తిని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. 40ఏళ్లుగా అమెరికాలో ఉన్నప్పటికీ తమ మనసంతా నియోజకవర్గ ప్రజలపైనే ఉండేదని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి అరాచకాలు పెరిగాయన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు హామ్యానాయక్, ఉషా, దేవేంద్ర, లావణ్య, మండల ప్రధాన కార్యదర్శి పొడ్డిశెట్టి సైదులు, సీనియర్ నాయకులు కుమారస్వామి, రఘు, మురళి పాల్గొన్నారు.

పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలి

నెల్లికుదురు: మండలంలోని వివిధ గ్రామాలల్లో పేరుకుపోయిన విద్యుత్ సమస్యలతోపాటు వివిధ శాఖల సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల సభలో వారు మాట్లాడారు. విద్యుత్ సమస్యలపై మాట్లాడుతున్న విద్యుత్ ఏఈ సింధుపై వివిధ గ్రామాల సర్పంచ్‌లు అసహనం వ్యక్తం చేశారు. కనీసం గ్రామంలో ఈ సమస్య ఉందని చెప్పడానికి ఫోన్ చేస్తే తీయడం లేదని సభ దృష్టికి తెచ్చారు. గ్రామాల్లో ఎక్కడికి అక్కడ విద్యుత్ తీగలు వేలాడుతూ మృత్యుకుహరాలుగా మారి ప్రాణాలు పోతున్నప్పటికీ విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు హాజరుకాని అధికారులపై నోటీసులు జారీ చేయాలని ఎంపీపీ మాధవి అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, సొసైటీ చైర్మన్లు గుండ వెంకన్న, దేవేందర్‌రావు, ఎంపీఓ పార్థసారథి, ఎంఈఓ గుగులోతు రాము, అకారులు పాల్గొన్నారు.



ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీపీ

వైద్యశిబిరం

గూడూరు: వర్షాకాలంలో ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికినీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని డాక్టర్ యమున అన్నారు. మండలంలోని మట్టెవాడ శివారు నేలవంచ గ్రామంలో సోమవారం అయోధ్యపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు యమున, దేవేందర్, హెచ్‌ఈఓ లోక్యానాయక్, పీహెచ్ఎన్ కోమల పాల్గొన్నారు. మండలంలోని బొద్దుగొండ రైతు వేదికలో సోమవారం ఆయూష్, హోమియో శాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై డాక్టర్ రజిత అవగాహన కల్పించారు.

తొర్రూరు రూరల్: మండలంలోని వెంకటాపురం, కేవుల తండాల్లో మాక్స్ విజన్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగన్నగౌడ్, ఉప సర్పంచ్ ధారవత్ రవి, వైద్యులు అనూష, వంశీ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బాలవికాస సంస్థ, ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి కరుణాకర్, సర్పంచ్ బీసు పూలమ్మ, కార్యదర్శి సోమన్న, మండల కోఆర్డినేటర్ ఉపేంద్ర, హెల్త్ సూపర్‌వైజర్ రాధాకుమారి పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



చెక్కు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ రూరల్: తెలంగాణ రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని 300 మందికి బీసీబంధు కింద కుల వృత్తుల వారికి, మైనార్టీ బంధుకింద 11 మంది ముస్లిం కుటుంబాలకు ఇటీవల లక్ష రూపాయలు చెక్కులు మంజూరయ్యాయి. ఇట్టి చెక్కులను ఎమ్మెల్యే మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పథకాలతో నేడు బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, జెడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, బీసీ సంక్షేమ జిల్లా అధికారి నర్సింహాస్వామి, మున్సిపాలిటీ చైర్మన్లు గుగులోతు సింధూర, వీరన్న, ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ తేజావత్ శారద, ఎంపీడీఓ ధన్‌సింగ్, మున్సిపాలిటీ కమిషనర్ రాజు, మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా నేరం



కేసముద్రం: మాట్లాడుతున్న బలరామకృష్ణ

కేసముద్రం: మానవ అక్రమ రవాణా నేరం అని, దానిని నిరోధించడం అందరి బాధ్యత అని ప్రజ్వల సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామకృష్ణ, సీడీపీఓ డెబోరా, ఎంపీపీ వోలం చంద్రమోహన్ అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, హైదరాబాద్, మహిళా శిశు సంక్షేమ శాఖ మహబూబాబాద్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజ్వల కోఆర్డినేటర్ సురేష్‌కుమార్, శివ, వెంకన్న, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ దుర్గా, సుగుణ, సువర్ణ, అంగన్‌వాడీ టీచర్‌లు పాల్గొన్నారు.

గూడూరు: సమాజంలో జరుగుతున్న మానవ అక్రమ రవాణకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రయ్య అన్నారు. మండలంలోని బొద్దుగొండ రైతువేదికలో సోమవారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, మహిళా శిశు సంక్షేమ శాఖ గూడూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణ నిర్మూలనపై అంగన్‌వాడీ టీచర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనిత, జ్యోతి, కళావతి, రాజేశ్వరి పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాల్లో 'నలంద' ప్రభంజనం

మహబూబాబాద్ అర్బన్: కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన ఆరో సెమిస్టర్ డిగ్రీ ఫలితాలు నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించి ప్రభంజనం సృష్టించారని నలంద విద్యాసంస్థల చైర్మన్ నూకల శ్రీరంగారెడ్డి, కరస్పాండెంట్ డాక్టర్ జోలి సత్యనారాయణ, డైరెక్టర్ జోలి సాధన, ప్రిన్సిపాల్ వై. కృష్ణ ప్రసాద్ సోమవారం తెలిపారు. బీఎస్సీ, బీజెడ్‌సీ విభాగంలో ఎస్‌కే సోహెల్ 8.46, తాటి ఆకాంక్ష 8.45, మహమ్మద్ మస్రత్ 8.21, బీకాంలో మల్లారపు వర్షిని 8.43, పొద్దుటూరి చందన 8.41, బత్తుల నవ్య శ్రీ 8.23, బీఎస్సీ ఎంపీసీ విభాగంలో దీకొండ స్వాతి 7.65, బీరెడ్డి బిందు 7.41, గిద్దరపోయినా నవ్య 7.26, బీఏలో బోయిన మహేశ్వరి 8.14, సాపవాత్ మౌనిక 7.53, భూక్య ప్రవీణ్ 7.50, అంబాలా నిఖిల్ రాజ్ 7.36, బీబీ విభాగంలో దాసరి మానస 7.69, రాగం మేఘన 7.26, సుంకరబోయిన స్పందన 7.20 జీపీఏ గ్రేడ్‌లు సాధించారన్నారు.



సోహెల్ వర్షిని మహేశ్వరి స్వాతి

సంక్షిప్త సమాచారం

మహిళ అదృశ్యం.. కేసు నమోదు

గార్ల: మహిళపై అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న సోమవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన కొప్పుల జ్యోతి డోర్నకల్ గ్రామంలోని ఓ రెస్టారెంట్‌లో పనిచేస్తోంది. ఈనెల 19వ తేదీన రెస్టారెంట్‌లో పనికి వెళ్లి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో, బాధితురాలి సోదరుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సైబర్ క్రైంపై అవగాహన

గార్ల: మహిళల చట్టాలు, సైబర్ క్రైం, ర్యాగింగ్‌లపై విద్యార్థినులకు ఎస్సై బానోత్ వెంకన్న సోమవారం అవగాహన కల్పించారు. మహిళలు, బాలికల భద్రత కోసం నిరంతరం పని చేస్తుంటారని, ఆపద సమయంలో డయల్ 100 లేదా జిల్లా షీటీం నంబర్ 87126 56395 ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లుగా గుర్తిస్తే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కోటేశ్వరి, ఏఎస్సై ఆనందం, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

బీసీలు ఐక్యంగా పోరాడాలి

కేసముద్రం: కులగణన జరపడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీనిపై బీసీలంతా ఐక్యంగా పోరాడాలని బీసీ కుల సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ మండల కన్వీనర్ కొలిపాక వెంకన్న సోమవారం తెలిపారు. కార్యక్రమంలో వెంకన్న, నర్సయ్య, కిషన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నెహ్రూసెంటర్: ఈనెల 27న హైదరాబాద్‌లో పెరిక కుల ఆత్మగౌరవ భవన భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతానికి పెరికలు తరలిరావాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో భూమి పూజ కార్యక్రమ వాల్‌పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌రావు, వెంకన్న, కానుగంటి వీరన్న, రమేష్, అచ్చ పాపయ్య పాల్గొన్నారు.

బెంచీల బహూకరణ

కొత్తగూడ: పాగుళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాతలు బెంచీలను సోమవారం బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం గుమ్మడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ మంగమ్మ, దాతలు బాలు, దేవందర్, రాజు, పూల్‌సింగ్, రాజెందర్ పాల్గొన్నారు.

నల్లబెల్లం పట్టివేత

మహబూబాబాద్ రూరల్: మండల పరిధిలోని జంగిలిగొండ గ్రామం వద్ద టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు జరిపి సోమవారం పదకొండు (5.5 క్వింటాళ్లు) బస్తాల నల్లబెల్లం, 30కిలోల పటిక పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఎస్సై మురళీధర్ రాజు తెలిపారు. పర్వతగిరి గ్రామ శివారు సోమ్లు తండాకు చెందిన తేజావత్ పూల్ సింగ్ ఆటోలో అక్రమంగా నల్లబెల్లం తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.

ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిర్ర యాకాంతంగౌడ్



కేసముద్రం: ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేసముద్రంవిలేజ్ శ్రీవివేకవర్ధినీ హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ ఎన్నికైనట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తులు

కురవి: డోర్నకల్ శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం టీపీసీసీ రాష్ట్ర ఆదివాసీ గిరిజన వైస్ చైర్మన్ మాలోత్ నెహ్రూనాయక్ సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, మెరుగు సత్యనారాయణ, లాలునాయక్ పాల్గొన్నారు.

గార్ల: గార్ల మండలం సీతంపేట ఎంపీటీసీ, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు గుండెబోయిన నాగమణి సోమవారం గాంధీభవన్‌లో ఇల్లందు నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

సన్మానం

గార్ల: గార్లలో మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదలకు కృషి చేసిన బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్‌కు సోమవారం హైదరాబాద్‌లో గార్ల వాసి బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విమల్‌కుమార్‌జైన్ శాలువా కప్పి ఘనంగా సన్మానించాడు.

మంత్రిని కలిసిన వద్దిరాజు రవిచంద్ర

కేసముద్రం: ఇటీవల నూతనంగా ఏర్పాటైన ఇనుగుర్తి మండల అభివృద్ధి గురించి, సోమవారం హైదరాబాద్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కలిశారు. తన స్వగ్రామమైన ఇనుగుర్తిని అభివృద్ధి పరిచేందుకు నిధులను మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

తొర్రూరు రూరల్: మండలంలోని చింతలపెల్లి గ్రామ శివారులో రైతు రాజబోయిన దూడలు ఎప్పటి లాగే సోమవారం పాడిగేదెలను గ్రామ శివారులోకి మేతకు తీసుకెళ్లాడు. కిందపడి ఉన్న సర్వీస్ వైర్‌ను గేదె ప్రమాదవశాత్తు తాకడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

తొర్రూరు రూరల్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలుగ్రామాల్లో జరిగిన సమావేశాల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. వెంకటాపురం అధ్యక్ష, కార్యదర్శులుగా మొగుళ్ల లింగన్నగౌడ్, గుండాల వెంకన్న, గోపాలగిరి అధ్యక్ష, కార్యదర్శులుగా చింతకుంట్ల లక్ష్మణ్, ధర్మరాపు యాకయ్య, మాటేడు అధ్యక్ష, కార్యదర్శులుగా నలమాల మహేష్, నరసింహారెడ్డి ఎన్నికయ్యారు.


సీడబ్ల్యూసీ సభ్యుల నియామకంపై హర్షం

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానిత సభ్యులుగా మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, ఏఐసీసీ ఎస్సీ ఎస్టీ విభాగం కోఆర్డినేటర్ కొప్పుల రాజు, మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డిలను నియమించటంపై కాంగ్రెస్ శ్రేణులు సోమవారం సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్ నాయక్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, కోఆర్డినేటర్ శ్రీధర్ పాల్గొన్నారు.

చైర్మన్‌ను కలిసిన నాయకులు

పెద్దవంగర: ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్‌గా నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం డాక్టర్ ఎస్.సుధాకర్‌రావును హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్టు కార్యాలయంలో మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసిశారు. మంత్రి దయాకర్‌రావు సుధాకర్‌రావును సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, నాయకులు రామచంద్రయ్య శర్మ, సోమనర్సింహరెడ్డి, శ్రీనివాస్‌రెడి ఉన్నారు.


నాగుల పంచమి పూజలు



మహబూబాబాద్ రూరల్: నాగుల పంచమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ మహాగాయత్రీ దేవాలయంలో సోమవారం భక్తులు పంచ నాగేంద్రుల సన్నిధిలో పూజలు చేశారు.

కురవి: మండల కేంద్రంలోని శివాలయంలో పుట్టలో భక్తులు పాలు పోసి భక్తిని చాటుకున్నారు.

పాఠశాల విద్య అత్యంత కీలకం



మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు విద్యపై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని జిల్లా విద్యా శాఖ ఏసీజీఈ మందుల శ్రీరాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని హోలీ ఏంజెల్స్ ఏకశిలా హైస్కూల్లో ఉన్నతిపై ఉపాధ్యాయులకు సోమవారం శిక్షణలో శ్రీరాములు హాజరై మాట్లాడారు. విద్యార్థులకు పాఠశాల విద్య అత్యంత కీలకమైందని, విద్యా అభ్యసన ఫలితాలను నిర్దేశిస్తు బాటలు వేస్తు మార్గదర్శం ఇస్తుందన్నారు. నెలవారీగా క్లాసుల విభజన, ప్రతి పాఠానికి పాఠ్య బోధన, అభ్యసన సాధన సోపానాలు ప్రత్యేక పరీక్షలు, వివిధ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ ఆజాద్ చంద్రశేఖర్, ఆర్పీలు, గెజిటెడ్ హెచ్ఎంలు మహంకాళి బుచ్చయ్య, జయ సాగర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.